


# కరపత్రం

SINCE 2014

ఆదివారం మే 11 2025 | సంపుటి :0 | సంచిక :208 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## సరిహద్దు ఉద్రిక్తతలతో రైల్వే స్టేషన్ల భద్రత పెంపు



2లో

## ఇలాంటి మామిడి పండ్లు తింటే.. రోగం వచ్చి చస్తాం : అధికారుల తనిఖీల్లో బయటపడిన ఘోరం



2లో




# హైదరాబాద్‌లో మిస్ వరల్డ్-2025 పోటీలు ప్రారంభం



హైదరాబాద్: నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పాక్ రెండు దేశాల సిద్ధాంతాన్ని ఎప్పుడో వ్యతిరేకించాం..

## మాకు ప్రత్యేక దేశం అవసరం లేదు: ఒవైసీ



- భారత్ లోని ముస్లింలకు ప్రత్యేక దేశం అవసరం లేదని, తాము ఇక్కడే ఉంటామని స్పష్టం చేశారు.
- రెండు దేశాల సిద్ధాంతాన్ని భారత్ లోని ముస్లింలు ఎప్పుడో వ్యతిరేకించారని చెప్పారు.
- పాక్ రెండు దేశాల సిద్ధాంతాలు చెప్పి ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ బోర్డర్ లో ఎందుకు కాల్పులు జరుపుతుందని ఒవైసీ ప్రశ్నించారు.
- ఉగ్రవాదం కోసం, రాజకీయ అవసరాల కోసం ఇస్లాంను వాడుకుని తమను తామే నాశనం చేసే వరకు పాక్ వచ్చిందని మండిపడ్డారు.
- ఇస్లాం ముసుగులో గత 75 ఏళ్లుగా భారత్ పై కుట్రలు పన్నుతూనే ఉందన్నారు.

2లో

## రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో మోస్తరు వర్షాలు..!



తెలంగాణలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

2లో

## ప్రజలు ఆందోళనలో.. అందాల పోటీల బిజీల్లో సీఎం



హైదరాబాద్: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా దేశ రక్షణ కోసం మన సైన్యం పోరాడుతున్న తీరు స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. దేశ ప్రజలంతా సైన్యానికి సంఘీభావం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పాక్ దాడిలో అమరుడైన ఏపీ జవాన్ మురళీ నాయక్‌కు బీఆర్ఎస్ ఘనంగా నివాళులర్పిస్తున్నదని చెప్పారు.

2లో

# భారత సైన్యం పోరాటం అద్భుతం

పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం అద్భుతంగా పోరాటం చేస్తోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశంసించారు. పహల్గాంలో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు. సిద్దిపేటలో శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ సంతోషిమాత దేవాలయంలో 108 హోమ కుండాలతో హనుమాన్ యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.



2లో

## శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిధిలో డ్రోన్లపై నిషేధం: సైబరాబాద్ సీపీ



2లో

# పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ



## రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు

## బషీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు

పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో

# అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

## ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
## భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
## పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
## ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో
పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఓవైసీ పాల్గొన్నారు. భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘానిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఓవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. చచ్చే వరకు భారత భూమి కోసమే బ్రతకాలని ఎమోషనల్ అయ్యారు. ఈభూమ్మీద పుట్టడం మన అదృష్టమని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ జనాలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఎంపీ అన్నారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుంది. అమాయకులను, చిన్న పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి' అని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.

# మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు



: ఈసారి దేశంలోకి నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించడం ద్వారా దేశమంతటా వర్షాలు మొదలవుతాయి. జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయవ్య భారతం నుంచి సెప్టెంబరు 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలై అక్టోబరు 15 నాటికి ముగుస్తుంది. ప్రస్తుతం ఇవి జూన్ 1 కంటే ముందుగా మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం ప్రకటించింది.
గతేడాది మే 30న రాగా.. 2023 జూన్ 8న, 2022 మే 29న దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే ఎల్‌నినో పరిస్థితుల అవకాశాన్ని సైతం తోసిపుచ్చింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీకి 18.2 శాతం తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

# భారత్‌తో ఉద్రిక్తతల వేళ.. పాక్ నెత్తిన 'బలోచ్' కుంపటి

భారత్‌ను రెచ్చగొడుతూ భంగపాటుకు గురవుతున్న పాకిస్థాన్ నెత్తిన మరో పిడుగు పడింది. దశాబ్దాలుగా ఆ దేశానికి కొరకరాని కొయ్యగా మారిన బలోచిస్థాన్ వేర్పాటువాద ఉద్యమం.. తాజా ఉద్రిక్తతల వేళ మరింత తీవ్రమైంది. తాజాగా అక్కడ ఓ పట్టణాన్ని బలోచ్ లిబరేషన్ ఆర్మీ స్వాధీనం చేసుకోవడంతో దాయాదికి స్వదేశంలోనే సవాల్ ఎదురైంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో గల కాలత్ జిల్లా మంగోచర్ పట్టణాన్ని తాము స్వాధీనం చేసుకున్నట్లు బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) శనివారం ప్రకటించింది. అంతేగాక, బలోచిస్థాన్ వ్యాప్తంగా 39 ప్రాంతాల్లో మెరుపు దాడులు చేశామని వెల్లడించింది. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని, మిలిటరీ కాన్వాయ్‌లపై దాడులు చేస్తామని హెచ్చరించింది. ఇప్పటికే కొంతమంది స్థానిక పోలీసులను బందీలుగా తీసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసు స్టేషన్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్న బీఎల్‌ఏ.. రహదారులను దిగ్బంధించింది. ఆపరేషన్ సిందూర్‌లో హతమైన టాప్ టెర్రరిస్ట్‌లు వీళ్లే.. వివరాలు వెల్లడి..!అయితే, బలోచ్ రెబల్స్ ప్రకటనపై పాక్ ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా.. శుక్రవారం కూడా పాక్ ఆర్మీ సిబ్బందిపై తిరుగుబాటుదారులు దాడి చేయగా.. 22 మంది సైనికులు మరణించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపైనా ఎలాంటి అధికారిక సమాచారం లేదు. భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో.. బలోచ్‌లో ఈ ఘటనలు చోటుచేసుకోవడం పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

# సరిహద్దు ఉద్రిక్తతలతో రైల్వే స్టేషన్ల భద్రత పెంపు

మొదటిపేజీ తరువాయి

భారత్ – పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో శ్రీధర్ వెల్లడించారు. ప్రయాణికుల భద్రతతో పాటు ఆస్తులపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని అన్నారు. నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్‌లైన సికింద్రాబాద్, కాచిగూడలో భారీగా భద్రతను పెంచినట్లు తెలిపారు. సీసీ కెమెరాల సంఖ్యను సైతం పెంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు శ్రీధర్ పేర్కొన్నారు. భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రత కారణాల దృష్ట్యా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలను మూసి వేయడంతో రైల్వేస్టేషన్లకు ప్రయాణికుల తాకిడి పెరిగిందన్నారు. దీంతో భద్రత కోసం ప్రత్యేక బలగాలను మోహరించినట్లు– చెప్పారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నామని సీపీఆర్‌వో శ్రీధర్ వెల్లడించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిధిలో డ్రోన్లపై నిషేధం: సైబరాబాద్ సీపీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు.
బాణసంచా కాల్చడంపై నిషేధం: సీపీ సీవీ ఆనంద్
హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్–పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# ఇలాంటి మామిడి పండ్లు తింటే.. రోగం వచ్చి చస్తాం : అధికారుల తనిఖీల్లో బయటపడిన ఘోరం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ లో ఇండ్లే గోదాములయ్యాయి. లోడ్లకు లోడ్లు మామిడి కాయలు తెప్పించుకోవడం.. ప్రభుత్వ నిషేదిత పదార్థాలతో మాగబెట్టడం.. పండ్లు నిగనిగలాడే రంగు వచ్చాక మంచి ధరకు అమ్ముకోవడం.. ఇది వ్యాపారులు చేస్తున్న మోసం. ప్రజలు, పిల్లలు ఏమైపోయినా పర్లేదు. ఎవరి ఆరోగ్యాలతో వీరికి పట్టదు. సంపాదనే ముఖ్యం. అలాంటి వ్యాపారులను శనివారం (మే 10) అరెస్టు చేశారు ఫుడ్ సేఫ్టీ అధికారులు.
శనివారం మధ్యాహ్నం మామిడిపండ్ల గోదాములలో టాస్క్ ఫోర్స్ పోలీసులు, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు తనిఖీలు నిర్వహించారు. అదే క్రమంలో గోదాంలలో కాకుండా ఇండ్లలో పోసి పండ్లు మాగబెడుతున్న వ్యాపారుల ఇళ్లపై కూడా దాడులు నిర్వహించారు. అధికారుల తనిఖీల్లో విస్తు పోయే నిజాలు బయటపడ్డాయి.
ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కార్బైడ్ ను వినియోగిస్తూ.. కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మాగబెడుతున్నట్లు అధికారులు గుర్తించారు. సలీమ్ నగర్ గోదాంలో రూ.60 వేల విలువైన కాయలను, శాలివాహన నగర్ లో రూ.3లక్షల 50 వేల విలువైన పక్వాని కోసం మాగబెట్టిన కాయలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ కకృతికి పాల్పడిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు.
ఇళ్లను గోదాంలుగా ఉపయోగిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పండ్లను మాగ పెట్టేందుకు ఎథిలైన్, కాల్షియం కార్బైడ్, కాల్షియం ఎసిటిలైడ్ వంటి కెమికల్స్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ వాడటం వల్ల ప్రజలకు చర్మ, ఊపిరితిత్తులు, కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలు వస్తాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. అదేవిధంగా పిల్లలో హార్మోనల్ ఇంబాలెన్స్ (హార్మోన్ల అసమతుల్యత) ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. కాల్షియం కార్బైడ్ ను పూర్తిగా నిషేధించినా వాడుతున్నారని.. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భారత్ దాడితో పాక్‌లో వణుకు

## సైనికదాడి ఆపితే మేమూ దిగివస్తాం
## పాక్ విదేవాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడి

భారత్ తమపై దాడి చేస్తే ఎదురుదాడికి దిగుతామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన పాక్



ఇప్పుడు మాట మార్చేసింది. పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఇషాక్ దర్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడులు ఆపితే తాము ఆపుతామని ఇషాక్ దర్ స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రక్తతల నేపథ్యంలో తాము తగ్గింపునకు సిద్ధంగా ఉన్నామని, అయిత భారత్ దాడులు ఆపితే తాము తగ్గుతామని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని అమెరికాకు స్పష్టం చేశామని వివరించారు.
ఇరుదేశాల మధ్య దాడుల వల్ల పాక్ ఆర్థిక పరిస్థితి కుదేలవ్వడం, ప్రజల పరిస్థితులు అధ్వానంగా మారే ప్రమాదం ఉండడంతో.. ఈ యుద్ధ వాతావరణాన్ని రూపుమాపడం కోసం న్యూఢిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని పాక్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితులు చేయి దాటకముందే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరుదేశాలకు సూచించారు. ఈ నేపథ్యంలో పాక్ విదేశాంగశాఖ మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గురువారం రాత్రి నుంచి పాక్ భారత సరిహద్దు ప్రాంతాల్లో దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాల పైకి వరసగా డ్రోన్లు ప్రయోగించింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని డ్రోన్లను ప్రయోగిస్తూ.. విఫలయత్నిం చేస్తుండగా, దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది. శనివారం మరోసారి జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, బాడ్‌మేడ్, భుజ్ తదితర ప్రాంతాలపై వీటిని మళ్లీ పంపేందుకు ప్రయత్నించగా భారత సైనికులు వాటిని కూల్చివేశారు.

# పాక్ రెండు దేశాల సిద్ధాంతాన్ని ఎప్పుడో వ్యతిరేకించాం..

మొదటిపేజీ తరువాయి

పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇండియా–పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం తీవ్రరూపం దాల్చింది. టెర్రరిజాన్ని మాత్రమే అంతం చేద్దాం.. సామాన్య పౌరులు నష్టపోకుండా చర్యలు తీసుకుందాం అని ఇండియా చేసిన హితబోధ పాక్ చెవికి ఎక్కడం లేదు. దీంతో నేల విడిచి సాము చేస్తున్నట్లుగా.. తన శక్తి ఏంటో తను గ్రహించకుండా కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది. ఈ పరిస్థితుల్లో ఎఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.
పాక్ వైఖరిని తీవ్రంగా ఖండించారు ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ. ఇస్లాం మతాన్ని వాడుకుని ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయాలని పాక్ చూస్తుందని మండిపడ్డారు. ఇండియాలో ఉన్న ముస్లింలకు ప్రత్యేక దేశం అవసరం లేదని.. తాము ఇక్కడే ఉంటామని అన్నారు. భారత్ లో ఉన్న ముస్లింలకు మరో దేశం కావాలనే పాక్ రెండు దేశాల సిద్ధాంతాన్ని తాము ఎప్పుడో వ్యతిరేకించామని అన్నారు.
స్వాతంత్ర్యం తర్వాత మహ్మద్ అలీ జిన్నా ప్రతిపాదించిన రెండు దేశాల సిద్ధాంతాన్ని భారత్ లో ఉన్న ముస్లింలు ఎప్పుడో వ్యతిరేకించారు. ఇప్పుడు మళ్లీ పాక్ ఆ పాచిపోయిన మాటనే వాడుకుని ఇండియాలో ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయాలని ప్రయత్నించడం ఖండిస్తున్నామని చెప్పారు. భారత్ లో 23 కోట్ల మంది ముస్లింలు ఉన్నారని, ఇక్కడ అందరూ సురక్షితంగా ఉన్నారని అన్నారు. తమకు మరో దేశం అవసరం లేదని ఉద్ఘాటించారు.
రెండు దేశాల సిద్ధాంతం చెప్పి ఆఫ్ఘనిస్తాన్ పై ఎందుకు దాడులు:
పాకిస్తాన్ రెండు దేశాల సిద్ధాంతాలు చెప్పి ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ బోర్డర్ లో ఎందుకు కాల్పులు జరుపుతుందని ఒవైసీ ప్రశ్నించారు. ముస్లింల కోసం ఆలోచిస్తున్నామని చెప్పే పాక్.. ఇరాన్, ఆఫ్ఘాన్ లో ఉన్నది ముస్లింలే అన్న విషయం ఎందుకు మర్చిపోతోందని అన్నారు. ఇస్లాం ముసుగులో ఉగ్రవాదాన్ని పెంచిపోషించే పాక్.. ఇతర ముస్లిం దేశాలపై ఎందుకు దాడులకు దిగుతుందని ప్రశ్నించారు.
ఉగ్రవాదం కోసం, రాజకీయ అవసరాల కోసం ఇస్లాంను వాడుకుని తమను తామే నాశనం చేసే వరకు పాక్ వచ్చిందని మండిపడ్డారు ఒవైసీ. ఇస్లాం ముసుగులో గత 75 ఏళ్లుగా భారత్ పై కుట్రలు పన్నుతూనే ఉందన్నారు. దీని వలన స్వీయ వినాశనం తప్ప ఏమీ సాధించలేదని ఈ సందర్భంగా ఒవైసీ అన్నారు.

# భారత సైన్యం పోరాటం అద్భుతం

మొదటిపేజీ తరువాయి

ఈ హెూమంలో పాల్గొన్న భక్తులందరికీ పేరుపేరునా నమస్కారం. దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా ఈ హెూమం సిద్దిపేటలో జరగడం చాలా సంతోషంగా ఉంది. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, భారతదేశంలో శాంతి నెలకొలపాలని దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీస్సులతో చేసే ఈ హెూమం ఫలించాలని కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. మన సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణలో ఈ భక్తి కార్యక్రమం మొట్టమొదటగా సిద్దిపేటలో ప్రారంభించడం జరిగిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ముఖ్యంగా యువతను భక్తి మార్గంలో నడిపించడానికి, సక్రమంగా క్రమశిక్షణతో నడిచేందుకు ఈ హనుమాన్ దీక్ష ఉపయోగపడుతోంది. కొంతమంది యువత దీక్ష పట్టిన సమయంలో మండుతున్న ఎండలో చెప్పులు లేకుండా తిరుగుతుంటారు. వారు భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. ప్రజలు చెడు మార్గాన్ని అనుసరించకుండా, మంచి మార్గంలో వెళ్లడానికి ఇలాంటి వారు స్ఫూర్తిగా నిలుస్తారు. భగవంతుని పూజిస్తూ, తల్లిదండ్రులను పూజిస్తూ, కష్టాన్ని నమ్ముకుని జీవితంలో పైకి రావాలి అని హరీశ్‌రావు అన్నారు.
ఈ రోజు సాయంత్రం సిద్దిపేట క్యాంప్ ఆఫీస్‌లో దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో భిక్ష, భజన కార్యక్రమం ఉంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ అందరినీ కోరుతున్నాను. ప్రతి సంవత్సరం కోమటి చెరువులో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. తెప్పోత్సవం అంటే ఎక్కడో విజయవాడలో లేదా ఇంకెక్కడో చూసేవాళ్లం. ఇప్పుడు కాళేశ్వరం నీళ్లతో కోమటి చెరువును నింపి, గోదావరి నీళ్లలో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. ఈ సారి కూడా సిద్దిపేట కోమటి చెరువులో అద్భుతంగా తెప్పోత్సవం నిర్వహించుకుందాం అని హరీశ్‌రావు అన్నారు.

# రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో మోస్తరు వర్షాలు..!

మొదటిపేజీ తరువాయి




హైదరాబాద్ : తెలంగాణలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఇవాళ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.
హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కురువ విజయ్ కుమార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అందాల పోటీలకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదన్నారు. అందాల పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరగాలని, యుద్ధ వాతావరణంలో కాదని చెప్పారు.
మిస్ వరల్డ్ పోటీలకు మూడంచెల భద్రత కల్పిస్తామని ప్రభుత్వం షెడ్యూల్ కూడా ప్రకటించింది, అత్యవసర సేవలు యుద్ధక్షేత్రంలో ఉండాలి కానీ, అందాల పోటీల్లో కాదని వెల్లడించారు. రేవంత్ పాలనలో రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని విమర్శించారు. సలహాదారులు ముఖ్యమంత్రికి ఏం సలహాలు ఇస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కగార్‌ను కూడా నిలిపి వేశారు. కగార్‌లో పాల్గొంటున్న బలగాలను కేంద్రం అత్యవసరంగా వెనక్కి పిలిచింది . సైన్యానికి సంఘీభావంగా దేశమంతా ర్యాలీలు జరుగుతుంటే సీఎం మాత్రం అందాల పోటీలు, క్యాట్‌వాక్ పోటీల్లో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు.
దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాలు, పోర్టులను కూడా మూసి వేశారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయని ప్రజలు ఆందోళనలతో ఉన్నారని తెలిపారు. ప్రజల భయాందోళనలు నివృత్తి చేయాల్సిన సీఎం రేవంత్ అందాల పోటీల బిజీలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందాల పోటీలు రాష్ట్ర భవిష్యత్‌కు కీలకమని ఓ చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి మాట్లాడొచ్చా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ తెలంగాణ పరువును దిగజారుస్తున్నారని విమర్శించారు. పాలన అంటే చిన్న పిల్లల ఆటనా అని మండిపడ్డారు. అభినవ నీరో రేవంత్ రెడ్డి .. మన విద్యార్థులు పంజాబ్, శ్రీనగర్ నుంచి సొంత స్థలాలకు రావాలనుకుంటున్నారు. వారిగురించి ఒక్కసారైనా ఆలోచించారా అని ప్రశ్నించారు. అలో లక్ష్మణా అని ఓ వైపు రైతులు అల్లాడుతుంటే.. సీఎం రేవంత్ అందాల పోటీలు అంటూ వెంపర్లాడుతున్నారు . సీఎం

# అయ్యప్ప దేవాలయంలో ని ఈడి చేత విచారణ జరిపించాలి

# సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ డిమాండ్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 10**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో జరిగిన అవినీతిపై సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి ఈడి చేత సమగ్ర విచారణ జరిపించాలని జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ శనివారం రోజున డిమాండ్ చేశారు జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో 2006 నుండి 2025 వరకు అయ్యప్ప దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు మరియు భక్తులు కానుకలు గా ఇచ్చిన కోట్లాది రూపాయలను అయ్యప్ప దేవాలయంలో తామే అన్నట్టుగా వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన కోట్లాది రూపాయలను వివిధ రైస్ మిల్లులకు కాటన్ మిల్లులకు



కాన్వాసింగ్ చెక్కుల రూపకంగా కోట్లాది రూపాయలను అన్యాక్రాతం చేసినారు అయ్యప్ప స్వామి దేవాలయం లో అన్ని తానే అని వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు వారి వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు తొత్తులుగా మారి పవిత్రమైన దేవాలయాన్ని దేవాలయానికి సంబంధించిన డబ్బును వారి స్వార్థ ప్రయోజనాల కోసం అయ్యప్ప దేవాలయంలోని భాగస్వాములకు అయ్యప్ప స్వాములకు భక్తులకు తెలియజేయకుండానే వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు డబ్బుతో పాటు దేవాలయానికి సంబంధించిన భూముల పైన ఈడి చేత సమగ్ర విచారణ జరిపించి వివిధ రైస్ మిల్లులకు కాటన్ మిల్లులకు కాన్వాసింగ్ లకు వ్యాపారులకు లావాదేవీల ద్వారా జరిపిన డబ్బును తిరిగి అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన డబ్బును మరియు భూములను తెలంగాణ ప్రభుత్వం దేవాదాయశాఖ ఆధీనంలోకి తీసుకోవాలని లేనియెడల జమ్మికుంట పట్టణ ప్రజలను తోపాటు అయ్యప్ప భక్తులను పట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు

## భారత సైనికులకు మద్దతుగా విశేష అభిషేకం, కోటి జపం, మహామృత్యుంజయ జపం.

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 10.**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో విశ్వేశ్వర ఆలయంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దుశ్చర్యలపై భారత సైనికులకు భారత ప్రజల కోసం ఎన్ని లేని పోరాటం చేస్తున్న సందర్భంగా వారి క్షేమం కోసం భారత ప్రభుత్వం సింధూర్ కార్యక్రమానికి మద్దతుగా తేదీ 12 -5 -2025 సోమవారం రోజున శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడి )శివాలయం లో ఉదయం 9:00 గంటలకు అన్నపూర్ణ సేవా సమితి వారు భక్తుల ఆధ్వర్యంలో 108 లీటర్ల పాలతో మరియు 108 కొబ్బరికాయ ల తో విశేష అభిషేకం కోటి జపము మహా మృత్యుంజయ జపము ప్రారంభము అవుతుందని అన్నపూర్ణ సేవా సమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు..

# ఆర్జీ 1 ఏరియాలో మెగా జాబ్ మేళా

**– ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

గోదావరిఖని, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు తెలంగాణా రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం సింగరేణి సి&ఎం.డి ఎన్.బలరాం సూచనల మేరకు రామగుండం ఏరియా 1లో ఆదివారం మెగా జాబ్ మేళా కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించుటకు శనివారం ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన సమావేశ హాలులో ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తలపెట్టిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ఆదివారం రోజున నిర్వహించుటకు సంబందించిన పనుల గురించి, చేపట్టవలసిన ప్రణాళికల గురించి అధికారులతో సమీక్షా నిర్వహించారు. జాబ్ మేళా కు సంబందించి



హైదరాబాదుకు చెందిన 80 నుండి 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబందించి కంపెనీల ప్రతినిధులు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. కంపెనీలలో పని చేయుటకు ఆసక్తి అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి వారికి ఉద్యోగ ఆవకాశాలు కల్పించుటకు త్వరలో ఇంటర్వ్యు ఆధారంగా ఎంపిక చేసి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతందని తెలిపారు. మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబందించిన అన్ని రకాల వసతులు, ఏర్పాట్లను పకడ్బందింగా నిర్వహించాలని ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా సజావుగా జరుగు విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జీఎం లలిత్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేసారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతి యువకులు పదవ తరగతి లోపు లేదా పదవ తరగతి నుండి పిజి, సాంకేతిక విద్య, ఇతర పై చదువులు చదివిన వారు 2 పాస్ పోర్ట్ సైజ్ పొటోలు, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాఫిలతో అర్జీ 1 జివిటిసిలో ఈ నెల 16లోపు ధరఖాస్తులను స్వయంగా అందజేయాలని జియం తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెం. 9491144252 నెంబరులో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులుు ఆంజనేయులు, శివ నారాయణ, కర్ణ, వరప్రసాద్, డాక్టర్ అంబిక, రవీందర్ రెడ్డి, లక్ష్మి రాజం, ధనలక్ష్మి బాయి, శ్రావణ్ కుమార్, అశోక్ రావు, రాజేశ్వర్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భరోసా ఆధ్వర్యంలో గొడుగు అందజేత



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

రోడ్డు మీద ఎండలో పండ్లు అమ్ముకుంటున్న నిరుపేద గృహినికి భరోసా ఆధ్వర్యంలో గొడుగును అందజేశారు. గోదావరిఖని 5 ఇంక్లైన్ ఏరియాలో ఎలాంటి నీడలేకుండా చాలా రోజుల నుండి ఎండలో పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వసంత అనే మహిళ తీవ్ర ఇబ్బందికి లోనవుతుందని గ్రహించి భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా గొడుగును అందించారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షుడు కుంట సదీ, రహీం, ప్రజా సేవకులు బొల్లం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్**

**– ప్రజల రద్దీ గల ముఖ్యమైన ప్రదేశాలలో బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 10:**

భారత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పరిధిలోని గోదావరిఖని బస్టాండ్, మెడికల్ కళాశాల, హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్, జీఎం ఆఫీస్, కోర్ట్ పరిసరాలు, ముఖ్యగా ఎక్కువ జన సంచారంతో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్, పార్సిల్ లను, బ్యాగ్ లను తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో గోదావరిఖని



ఏసిపి, ఇన్స్పెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్, బాంబు స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే,సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఏసీపి తెలిపారు. తనిఖీలలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు భూమేష్ రమేష్ శ్రీనివాసులు, కోటేశ్వర్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 10:**



ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాదాన్ని అణిచేందకు పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా శనివారం రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం 'టీ' జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన చౌరస్తా వరకు సాగింది. అతిపెద్ద జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. పాక్ పాలకులు, ఉగ్రవాదులు ఎవరైనా సరే భారతదేశ సార్వభౌమత్వంపై దాడి చేయాలనే చూస్తే సహించేది లేదని ప్రముఖ న్యాయవాది, రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు తోపాటు, ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చి రెడ్డి, కోశాధికారి తూముల అశోక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రముఖ పాత్రికేయులు జీవన్ బాబు నిట్టూరి, కల్చరల్ సెక్రెటరీ చందుపట్ల తిరుపతి రెడ్డి, చింతల రాజి రెడ్డి, చందుపట్ల మల్లారెడ్డి, మారుపాక రాజేంద్ర కుమార్, బంక రామస్వామి, కొమురవెల్లి సుధాకర్, బండారి ఓదెలు, ప్రముఖ న్యాయవాది భాగవతుల శాంతన్ కుమార్, బయ్యగోని శ్రీనివాస్(ఎయిర్టెల్ సీనన్న), నలుమాసు సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్ రెడ్డి, పోలాడి శ్రీనివాస రావు, చింతకింది కృష్ణ, తూముల సంతోష్ రావు, పసుల రాము, నరేడ్ల సదయ్య, రుద్రబట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితులకు న్యాయస్థానం ముందు శిక్ష పడినప్పుడే..ప్రజలలో పోలీసులపై నమ్మకం పెరుగుతుంది

**– యన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ పై దృష్టి సారించాలి**

**– ఎన్.డి.పి.యస్ కేసులలో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా చూడాలి**

**– కోర్టు డ్యూటీ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి :**

సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం, కోర్టు డ్యూటీ అధికారులతో శనివారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని, తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకోవడానికి వీలులేదని,



న్యాయస్థానం ముందు నిందితులకు శిక్ష పడినప్పుడే ప్రజలలో పోలీసులపై నమ్మకం పెరుగుతుందన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్స్ ఎగ్జిక్యూట్ చేయాలని అన్నారు. ముఖ్యంగా ఎన్.డి.పి.యస్ కేసులలో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా చూడాలని అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి హోల్డ్ చేయబడిన డబ్బులు బాధితులకు అందేవిధంగా సంభందిత బ్యాంక్ లకు ఆదేశాలు జారీ చేసేవిధంగా చూడాలని ఆయన సూచించారు. ఈ నెల 14వ తేది వరకు జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ నందు రాజి కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్నీ కేసులలో కక్షిదారులు రాజీ కుదుర్చుకునేల చూడాలన్నారు. కోర్ట్ డ్యూటీ అధికారులు ఇటు పోలీసు శాఖకు, అటు న్యాయ శాఖకు వారధిగా ఉంటూ కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ నందు జిల్లాను మొదటి వరుసలో ఉంచాలన్నారు. ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ కే శ్రీనివాస్ రావ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, కోర్ట్ లైజనింగ్ అధికారి సత్యనారాయణ, డీసీఆర్బీ సిబ్బంది, కోర్ట్ డ్యూటీ అధికారులు తదితరులు ఉన్నారు.

## పాకాల రవీందర్ రెడ్డికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ..

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మే 10**




హుజురాబాద్ పట్టణంలోని కాకతీయకాలనీకి చెందిన ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకుడు, పాత్రికేయుడు పాకాల రవీందర్ రెడ్డి మాతృమూర్తి పాకాల మాణిక్యమ్మ ఇటీవల మృతిచెందగా వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రవీందర్ రెడ్డినీ,అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాణిక్యమ్మ మృతి చెందిన తీరును రవీందర్ రెడ్డిని అడిగి తెలుసుకుని వారికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఆరె కటికలు రాజకీయాల్లో ఎదగాలి





## - రాష్ట్ర ఛైర్మన్ నర్సింగరావు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

రాజకీయ అవకాశాలను ఒడిసి పట్టుకునేందుకు ఆరె కటికలు ఐక్యం కావాలని ఆరె కటిక రాష్ట్ర ట్రస్టు చైర్మన్ గౌలికార్ నర్సింగరావు పిలుపునిచ్చారు.నిజామాబాద్ నగర ఆరే కటిక కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారం శుక్రవారం రాత్రి జరిగింది.ముఖ్యాతిథిగా పాల్గొన్న నర్సింగరావు రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఆరేకటికలు వ్యూహాత్మక వైఖరితో ముందుకు సాగాలన్నారు.రాజకీయాధికారం అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు.నూతన అధ్యక్షులు జమాల్పూర్ రమేష్ నాయకత్వంలో ఆరే కటికల సంక్షేమం,అభివృద్ధి



సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు.నర్సింగరావు నూతనంగా ఎన్నికైన జమాల్పూర్ రమేష్ మాట్లాడుతూ,అందరిని కలుపుకుని వెళ్తానని,మూడేళ్ళ పదవీ కాలం లో ఆరే కటికల ఆత్మ గౌరవం పెరిగే విధంగా పనిచేస్తానని అన్నారు.రాష్ట్ర నాయకులు రవిలాల్,మురళీ ధర్,జితేందర్,సంజయ్ రాజ్ మాట్లాడుతూ నిజామాబాద్ ఆరేకటికలు రాజకీయ చైతన్యం కలిగి ఉన్నారని,స్థానిక ఎన్నికల్లో నిలబడి గెలవాలని ఆకాంక్షించారు.నగర ఆరేకటిక సంఘం ప్రధాన కార్యదర్శి న్యంతాబాద్ అశోక్,కోశాధికారిగా మిర్యాలకర్ ఓం ప్రకాష్,గౌరవ అధ్యక్షునిగ ఆంకార్ రాజారామ్ చేత పదవీ ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆరే కటిక సంఘం హై కమాండ్ నేతలు న్యామ్తబాద్ నాగోజి,నెహ్రూ బియ్యకర్, బిల్లి శంకర్,గాంధీ,మోహన్ లాల్,మాజీ కార్పొరేటర్ శివ చరణ్,జిల్లా అధ్యక్షుడు ఆంకార్ మహేష్,శంకర్,పిల్లి శ్రీకాంత్,లక్ష్మన్,న్యామ్తాబాద్ రవి,ఆనంద్,శ్రీనివాస్,రాజేష్,జమాల్పూర్ గణేష్,డాక్టరు జమాల్పూర్ రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి...
# కార్మిక సంఘాల జేఏసి నాయకుల పిలుపు..

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి.

ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టి.యు.సి.ఐ-సి.ఐ.టి.యు - ఐ.ఎఫ్.టి.యు-టి.ఎన్.టి.యు.సి-ఐ.ఎఫ్.టి.యు ల సంఘాల జేఏసీ నాయకులు మల్లేష్, శంకర్ గౌడ్, వరదయ్య, సి.హెచ్. హనుమంతరావు, డి.పోశెట్టి లు పిలుపునిచ్చారు. శనివారం బోధన్ పట్టణంలోని పి.ఆర్.టి.యు భవన్ లో సమావేశం నిర్వహించిన అనంతరం 20 న బంధుకు సంబంధించిన గోడపత్రులను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల బిజెపి ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, కానీ కార్మికుల వేతనాలు తిరగలేదన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పొరేట్ కంపెనీల అనుకూల కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టియుసిఐ నాయకులు నాగేశ్వర్, లాలు, ప్రవీణ్, సిఐటియు నాయకులు గోపి తదితరులు లు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపాదికన నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని ఎనిమిది గ్రామాలలో నిర్వహించిన రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. శుక్రవారం ఆర్మూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశమై భూభారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 5 నుండి 8వ తేదీ వరకు మెండోరా మండలంలోని 8 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల సందర్భంగా 706 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని హితవు పలికారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారని అన్నారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులో వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. అందులోనూ పైలట్ ప్రాతిపదికన నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కావడం వల్ల అందరి దృష్టి కేంద్రీకృతం అయి ఉంటుందని, ఏ చిన్న అవకతవకలకు తావు కల్పించినా ప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హితవు పలికారు. కావాలని తప్పిదాలకు తావు కల్పిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండా నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలి కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీ దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, సాధారణ విచారణలు మాత్రమే జరపాలని, హైకోర్టులో స్టే తొలగిన మీదట, ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా, పీ.ఓ.టీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే దరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ఈ నెల 12 నుండి దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియలు చేపట్టి, వారం రోజుల్లో పూర్తి చేయాలని, ఈ నెల 20 వ తేదీ లోపు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని దరఖాస్తుల విచారణ పూర్తి కావాలని రెవెన్యూ బృందాలకు గడువు విధించారు. క్షేత్రస్థాయి విచారణలో జాప్యానికి తావులేకుండా ఇతర మండలాల సర్వేయర్ల కూడా పైలెట్ మండలానికి కేటాయిస్తామని, రెవెన్యూ బృందాలు సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత గడువులోపు దరఖాస్తుల పరిశీలన, విచారణలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షనర్ల సదస్సును విజయవంతం చేయండి

కరపత్రం ప్రతినిధినిజామాబాద్ టౌన్,మే 10 :




పెన్షన్ చెల్లింపులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ భవన్ లో ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కన్వీనర్ రామ్మోహన్ రావు తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఈవిల్ నారాయణ,హమీ దుద్దీన్, లావు వీరయ్య, లక్ష్మీనారాయణ,రాధా కిషన్ తదితరులు ఉన్నారు.

# ఎక్స్ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి గారిని పరామర్శించినకందూరి జానారెడ్డి

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, ఎక్స్ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి గారిని శనివారం రోజు ఆయన నివాసంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందూరి జానారెడ్డి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను తెలుసుకున్నారు.

# దేశభక్తికి నిలువెత్తు రూపం మహారాణ ప్రతాప్

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ




సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

ధైర్యానికి, సౌర్యానికి, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం రాణా ప్రతాప్ మహారాజ్ అని, మొఘలుల నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడిన భరతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. మహారాణా ప్రతాప్ జయంతి పురస్కరించుకుని నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో బొందిల రజక సంఘం నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. సంఘం పెద్దమనుషులతో కలిసి రాణా ప్రతాప్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన గడ్డిపరక సైతం ఈ దేశ పౌరుషాన్ని, దేశభక్తిని పాలుపంచుకుంటుందని అనడానికి నిదర్శం మహారాణ ప్రతాప్ గుర్రం చేతక్ దీనికి నిదర్శనం అన్నారు. హల్ది ఘటి యుద్ధంలో వీరోచితంగా పోరాడి తన ప్రాణప్రయస్థితిలో ఉన్న మహారాణ ప్రతాప్ ను రక్షించడానికి 26 అడుగుల కందకం పైనుండి దూకి రక్షించడమే అందుకు నిదర్శనం అన్నారు. మహారాణా ప్రతాప్ సింగ్ మహారాజ్ విదేశీయులకు సైతం స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. శక్తివంతమైన అమెరికా పైన రెండు దశాబ్దాలు సుదీర్ఘ పోరాటం అనంతరం విజయం సాధించిన వియత్నాదేశ అధ్యక్షుడు స్వయంగా తమ గెలుపుకు మహారాణ ప్రతాప్ సింగ్ మహారాజ్ ప్రేరణదాయకం అని పేర్కొన్న విషయాన్నీ గుర్తు చేసారు. వియత్నాం విదేశాంగ శాఖ మంత్రి భారత దేశ పర్యటనకు వచ్చినప్పుడు స్వయంగా ఉదయపూర్ లో రాణా ప్రతాప్ సమాధిని దర్శించి అక్కడ ఉన్న పిడికెడు మట్టి తీసుకొని ఈ దేశ వీరత్వం ఇక్కడ ఉన్న వీరుల ప్రేరణ మా దేశాన్ని కూడా అవసరమున్నది అని చెప్పి ఆ మట్టిని తీసుకెళ్లి వియత్నాం దేశ మట్టిలో కలపడం జరిగిందన్నారు. భారతదేశానికి,ఇక్కడ పుట్టిన వీరుల పౌరుషనికి ప్రపంచ దేశాలు సైతం ఆశ్చర్యపోయాయని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చత్రపతి శివాజీ మహారాజ్,రాణా ప్రతాప్ లాంటి వీరుల స్ఫూర్తితో నేడు పాకిస్తాన్ పైన ఉగ్రవాదం పైన ఉక్కు పాదం మోపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భరత మాతకు వీర తిలకం దిద్దేందుకే ఆపరేషన్ సిందూర్

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ




కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ మే 10 :

భరత మాత నుదుట ఉగ్రవాదుల రక్తంతో తిలకం దిద్దేందుకే ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత సైన్యానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని కోరుతూ నీలకంఠేశ్వరాలయంలో ఎమ్మెల్యే గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ వైపు శత్రు దేశాలు కన్నెత్తి చూడాలనుకున్నా, ఒక్క భారతీయుడిని ముట్టుకోవాలన్నా ప్రస్తుత యుద్ధం ప్రధాన మోడీ హెచ్చరిక అని అన్నారు. ఇక్కడ ఉన్న కొంతమంది అర్బన్ నక్సలైట్లు ఆపరేషన్ సిందూర్ ని అవమానించే విధంగా మాట్లాడుతున్నారని వారికి సమాధానం ఇస్తూ ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాకిస్తాన్ కు జీ హుజూర్ అనేందుకు కేంద్రంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాదని భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని గుర్తు చేశారు. యుద్ధ సమయంలో దేశాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్న వారిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.